క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విద్యుత్ శాఖ ఏఈ ప్రదీప్ వర్మ

శంకర్‌పల్లి: మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రదీప్ వర్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33కేవీ శంకర్‌పల్లి, 132కేవీ దొంతాన్‌పల్లి 11కేవీ హైదరాబాద్ రోడ్డు, 11కేవీ మంజీరా ఫీడర్, 11కేవీ కొండకల్, 11కేవీ మహాలింగపురం, 11కేవీ పర్వే, 11కేవీ చేవెళ్ల ఫీడర్‌లో మరమత్తులు, చెట్ల తొలగింపు కారణంగా కొండకల్, మోకిల, మహాలింగపురం, బుల్కాపురం, హైదరాబాద్ రోడ్డు పరిసరాలల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. మంగళవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

శివాజీ విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

షాద్‌నగర్: విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దూసకల్ గ్రామంలో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మురళీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ శివకుమార్‌యాదవ్‌లు, భజరంగ్ దళ్ కన్వీనర్ శ్రీకృష్ణ, శ్రీనివాస్, రామస్వామి, వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాచయ్య, వంశీ, గిరి, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ ఫెడరేషన్ కమిటీ అధ్యక్షుడిగా వసంతరావు



షాద్‌నగర్: తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ షాద్‌నగర్ ప్రాంత అధ్యక్షుడిగా గుడె వసంతరావు ఎన్నికయ్యారు. మున్సిపాలిటీలోని బీవీరావునగర్ కాలనీలో ఫెడరేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వసంతరావు, సెక్రటరీగా పాతూరి రఘుపతి, ట్రెజరీగా కొడాలి సురేష్‌బాబు, సభ్యులుగా వెంకటేశ్వర్‌రావు, కొర్రపాటి శ్రీనివాస్‌రావులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు వెంకట్‌రావు, మోహన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవి, అభిషేక్ పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

బీజేపీ నాయకుడు తులసిరామ్ విజయ్‌కుమార్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తులసీరామ్ విజయ్‌కుమార్

మొయినాబాద్: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని బీజేపీ నాయకుడు తులసిరామ్ విజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాపులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో తాగేందుకు నీరు దొరక్క ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతారన్నారు. ప్రజల దాహార్తి తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో టీఎస్‌ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, కార్యదర్శి వెంకటేశ్, నాయకులు నిఖిల్, రాహుల్, మాణిక్యం, బన్నీ, రజినీకాంత్, మధు, నవీన్, గిరి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన సభ్యులు

షాద్‌నగర్ టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ టౌన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2023–24 సంవత్సరానికి క్లబ్ టౌన్ అధ్యక్షుడిగా కమ్మదనం సందీప్, కార్యదర్శిగా అశ్విన్ పటేల్, కోశాధికారిగా వెంకట్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ ప్రేమ్ సాయికుమార్, మనోహర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సుధాకర్, శాంతిలాల్ పటేల్, రమాదేవి, శ్రీనివాస్‌రెడ్డి, శివనాగయ్య పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో దిగుబడులు



షాబాద్: వరిసాగులో నారుమడి నుంచే సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే చీడపీడల నివారణ, అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుంది. వరిలో యాజమాన్య పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మండల వ్యవసాయాధికారి వెంకటేశం రైతులకు వివరించారు.

విత్తనం శుద్ధి చేయడం

నారుమడి పోసే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలి. కార్బండిజమ్‌ను ఒకగ్రాము, పొడి విత్తనము శుద్ధికి మూడు గ్రాముల చొప్పున కిలో విత్తనానికి వాడుకోవాలి. తడివిత్తన శుద్ధికి గ్రాము కార్బండిజమ్‌ను ఒక లీటర్ నీటిలో కలిపి 24గంటలు నానబెట్టి, 24గంటలు మండే కట్టి మొలకలను దంపనారు మడిలో చల్లుకోవాలి. విత్తన మోతాదు ఎకరాకు 20నుంచి 25 కేజీలు ఉంటుంది.

ఎరువుల యాజమాన్యం

ఎకరాకు సరిపడే నారును ఐదు సెంట్లలో రెండు కిలోల నత్రజని (5 కిలోల యూరియా), ఒక కిలో భాస్వరం (ఆరుకిలోల ఎస్ఎస్‌పీ)కిలో పొటాషియం (రెండు కిలోల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్) ఎరువులను నారు వేసిన ముందు చివర వేసుకోవాలి. ఒక కిలో నత్రజని విత్తనం చల్లే ముందు మరో కిలో విత్తిన 12నుంచి14రోజులకు వేయాలి. 50 కిలోల యూరియాకి 10కిలోల వేపపిండిగాని, 250గ్రాముల మత్తిగాని కలిపి రెండు రోజులు నిల్వ ఉంచి, పొలంలో వెదజల్లితే నత్రజని వినియోగం పెరుగుతుంది. పొటాష్ ఎరువులను రేగడి నేలల్లో ఆఖరి దమ్ములో సగం, అంకురం ఏర్పడే దశలో మిగతా సగాన్ని వేయాలి. కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగాగిన, దుబ్బులో వేయవద్దు దమ్ములోనే వేయడం మంచిది.



షాబాద్‌లో సాగు చేసిన వరి పంట

జింకు లోపం లక్షణాలు

పై నుంచి మూడు లేక నాలుగు ఆకుల్లో మధ్య తేడా లుంటాయి. నాటిన రెండు, నాలుగు వారాల్లో ముదురాకు చివరలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ఇటుక రంగు మచ్చలు కనిపిస్తాయి.ఆకులు చిన్నవిగా పెలుసుగా ఉండి వంచగానే శబ్దం చేస్తూ విరిగిపోతాయి. మొక్కలు గిడసబారి దుబ్బు చేయవు. నత్రజని వేసినపుడు పైరు పచ్చగా ఉండదు.

నివారణ ఇలా..

ప్రతి సీజన్‌లో ఆఖరి దమ్ములో ఎకరాకు 20 కిలోల జింకు సల్ఫేట్ వేయాలి. లేకుంటే పైరుపై జింకు లోపం కనిపిస్తుంది. లీటరు నీటికి ఒక గ్రాము జింకు సల్ఫేట్‌ను కలపాలి. ఐదు రోజుల వ్యవధిలో రెండు నుంచి మూడు సార్లు పిచికారీ చేయాలి. భాస్వరం ఎరువులను జింకు సల్ఫేట్ కలిపి వేయరాదు. కనీసం మూడు రోజుల వ్యవధి ఉండాలి. జింకు సల్ఫేట్ ద్రావణంలో పురుగు, తెగుళ్ల కలిపి వాడకూడదు. బోరు నీటిని వాడుతున్నట్టైతే రెండు సంవత్సరాలకు ఒకసారి నీటి పరీక్ష చేయించాలి. ఒక వేల నీటిలో ఉప్పు ఎక్కువగా ఉన్నట్లయితే క్లిష్టమైన దమ్ములో ఈ నీటిని పంటకు ఇవ్వకుండా ఆపేసి, మంచినీటిని అందించాలి.

ధ్యానంతో బహుళ ప్రయోజనాలు

ధ్యాన ప్రచార కార్యదర్శులు ఆంజనేయరెడ్డి, రాధ



అవగాహన కల్పిస్తున్న ప్రచార కార్యకర్త రాధ

షాబాద్: ధ్యానంతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శులు బంగ్లా ఆంజనేయరెడ్డి, రాధ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మద్దూరు, చిన్న సోలీపేట్, పెద్ద సోలీపేట్, పెద్దవేడు, హైతాబాద్ గ్రామాల్లో ప్రజలకు ధ్యానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతినిత్యం ధ్యానం చేయడం ద్వారా బహుళ ప్రయోజనాలు సమకూరుతాయని తెలిపారు. నిత్యజీవితంలో ఎదుర్కొనే ఒత్తిడిలు దూరమవుతాయని, ప్రస్తుతం శరీరంలో ఉండే ఏ జబ్బులైనా నయం అయ్యి భవిష్యత్తులో ఎలాంటి వ్యాధులు రావని చెప్పారు. నిత్యజీవితంలో ధ్యానం భాగం కావాలని సూచించారు. కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు శ్రీనివాస్, స్వప్న, వెంకటలక్ష్మి, శైలజ, రాధ, సుభద్ర, యాదయ్య, విజయ్‌కుమార్ తదితరులున్నారు.

ఘనంగా బీరప్ప బోనాలు



ప్రత్యేక పూజలు చేస్తున్న సర్పంచ్ అనిత

షాబాద్: మండల పరిధిలోని లక్ష్మరావుగూడ గ్రామంలో సోమవారం బీరప్ప బోనాల ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం నుంచి భక్తులు దేవాలయం వద్ద బారులు తీరి గ్రామదేవతకు మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా తరలివచ్చి గ్రామ దేవతకు నైవేద్యాలు సమర్పించారు. తెలంగాణ ప్రజల సంస్కృతి సంప్రాదాయలతో జరుపుకొనే అత్యంత వైభవంగా జరుపుకొన్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనితసత్యం, ఉపసర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, జోగు వెంకటయ్య, వెంకట్‌స్వామి, రాజశేఖర్‌రెడ్డి, కుమార్, గ్రామస్తులు తదితరులున్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి



చిన్నారులకు పరీక్షలు నిర్వహిస్తున్న జయలక్ష్మి

కేశంపేట: పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి అన్నారు. సోమవారం కేశంపేటలోని నాలుగవ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్ హెల్త్ టీం అంగన్ వాడీ పిల్లలకు చేస్తున్న హెల్త్ చెకప్‌లను ఆమె పరిశీలించారు. అనంతరం డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ... పిల్లలకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. దీంతో వారు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. పిల్లల బరువు, శారీరక, మానసిక ఎదుగుదల సరిగా లేకుంటే వెంటనే వారికి హిమోగ్లోబిన్ పరీక్ష చేయించాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలకు కావాల్సిన పోషకాహారాన్ని అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి పది రోజులకు ఒకసారి పిల్లల బరువును పరిశీలించాలని సూచించారు. అదే విధంగా రక్తహీనత ఉన్న పిల్లలకు బాలామృతం, గుడ్లు తినిపించాలని అన్నారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే సమీపంలో ఉన్న వైద్యులను సంప్రదించి చికిత్సలు చేయించాలని అన్నారు. ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం అందజేసి పౌష్టికాహారాన్ని చిన్నారులకు క్రమం తప్పకుండా అందించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఎంపీహెచ్‌సీఓ ఆంజనేయులు, డాక్టర్ అరుణ, ఫార్మసిస్టు అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్ మమత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి

షాద్‌నగర్: ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చిన్న చిల్కమర్రి గ్రామంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లోని ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. దీంతో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పల్లె నర్సింహ్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా యాదయ్య, అశోక్, ప్రధాన కార్యదర్శిగా వీరేష్, సహాయ కార్యదర్శులుగా నరేష్, వీరయ్య, కోశాధికారిగా శివకుమార్, సభ్యులుగా శ్రీశైలం, సత్తయ్య, బాలకృష్ణ, ప్రవీణ్, దశరథ్, శేఖర్, రాంరెడ్డి, నర్సింలు, రవి, వికాస్, ఈశ్వరయ్య, వెంకటేష్, చంద్రయ్యలను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దర్శన్, అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

కార్యదర్శుల క్రమబద్ధీకరణ చేపట్టాలి

నల్లబ్యాడ్జిలతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



నిరసన తెలుపుతున్న కార్యదర్శులు

చేవెళ్ల: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం ముగిసిపోయినందున వెంటనే ప్రభుత్వం క్రమబద్ధీకరణకు జీఓ జారీ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సోమవారం నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రొబేషనరీ కాలం నాలుగేళ్లు పూర్తి అయినప్పటికీ ప్రభుత్వం క్రమబద్ధీకరణ జీఓ జారీ చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. జీఓ 26 ప్రకారమే న్యాయబద్ధంగా నాలుగేళ్ల పూర్తి అయినందునే రెగ్యులర్ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబ ద్ధీకరణ జీవోను విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం త్వరగా పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



చెక్కు అందజేస్తున్న అరుణ అంజయ్యగౌడ్ దంపతులు

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఉత్తర రామలింగేశ్వరస్వామి (రామేశ్వరం) దేవాలయం అభివృద్ధికి సోమవారం కమ్మదనం ఎంపీటీసీ బొమ్ము అరుణ అంజయ్యగౌడ్ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బొమ్ము అరుణ అంజయ్యగౌడ్ దంపతులు, కుటుంబ సభ్యులు రామేశ్వరంలోని రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ సంపత్‌కుమార్‌కు రూ.50వేల చెక్కును అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. పురాతన దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రామేశ్వరం ఆలయ అభివృద్ధికి దాతలు తమవంతు సహాయ సహకారాలను అందించేందుకు ముందుకు రావాలని కోరారు. రామలింగేశ్వరస్వామి కరుణాకటాక్షం అందరిపై ఉండాలని అన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



కొందుర్గు: కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

కొందుర్గు: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం కొందుర్గు మండల కేంద్రంలోని జీఎం పటేల్ గార్డెన్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, రంజాన్‌ను పురస్కరించుకొని ముస్లింలకు ప్రభుత్వం సరఫరా చేసిన గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతుందని అన్నారు. తద్వారా అభివృద్ధిలో రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చాలా మంది వివిధ పార్టీలకు చెందిన నేతలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. పల్లెలు, పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి, గ్రామాల మరింత అభివృద్ధి సాధ్యమని అన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

మండల పరిధిలోని ముట్పూరు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ రాంరెడ్డి, కొందుర్గు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్‌తో పాటుగా హన్మంత్, శంకర్, తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

షాద్‌నగర్: దారుణహత్యకు గురైన కొత్తూరు మండలం మల్లాపూర్‌కు చెందిన డాక్యుమెంట్ రైటర్ కరుణాకర్‌రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. కరుణాకర్‌రెడ్డి హత్యను ఖండిస్తూ ఆయన ఆత్మ కుశాంతి చేకూరాలని కోరుతూ సోమవారం సాయంత్రం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో పాటుగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కరుణాకర్‌రెడ్డి హత్యకు గురికావడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంకాయల నారాయణరెడ్డి, దేవేందర్ యాదవ్, బెండి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మోర్చా నాయకుడు బీజేపీకి రాం రాం



అయోధ్య శ్రీనివాస్

షాద్‌నగర్‌రూరల్: బీజేపీ గిరిజన మోర్చాలో పని చేస్తున్న గిరిజన నేత అయోధ్య శ్రీనివాస్ సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. హిందూ వాహినిలో చురుకైన నాయకుడిగా పని చేసిన అయోధ్య శ్రీనివాస్ బీజేపీలో చేరి నందిగామ మండల గిరిజన మోర్చా అధ్యక్షుడి పని చేశారు. భవిష్యత్‌లో ఏ పా ర్టీలో చేరుతారనే విషయంపై నిర్ణయం తీసుకోలేదని వివరించారు.

యువత రక్తదానం చేయాలి

ఫైర్ ఆఫీసర్ నాగార్జున

తాండూరు టౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తాండూరు పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నాగార్జునతో పాటు 35 మంది ఫైర్ సిబ్బంది, ఇతరులు రక్తదానం చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఓ మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. ముఖ్యంగా యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వంట చేసిన అనంతరం గ్యాస్ ఆఫ్ చేయడం లేదా కట్టెల పొయ్యిని పూర్తిగా ఆర్పేయాలన్నారు. గ్రామాల్లో గడ్డివాముల దగ్గర ఎలాంటి మంటలు పెట్టరాదని, తాగేసిన బీడీ, సిగరెట్ ముక్కలను విధిగా ఆర్పేయాలన్నారు. రక్తదానం చేసిన సిబ్బంది, ఇతరులను ఈసందర్భంగా ఆయన అభినందించారు.

ఆర్థిక సాయం అందజేత

కుల్కచర్ల: కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం గొరిగడ్డ తండాకు చెందిన నాగ్యనాయక్ మృతిచెందాడు. స్థానిక నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు ప్రజలకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాంచందర్, లాలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

ట్రాఫిక్ సీఐ ఎన్. వాసు



బొలార్డ్స్ ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీసులు

చేవెళ్ల: ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సీఐ ఎన్. వాసు అన్నారు. మండలంలోని చేవెళ్ల- శంకర్‌పల్లి రోడ్డుపై ఉన్న బస్‌స్టేజీల వద్ద సోమవారం ట్రాఫిక్ పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణ బోర్డులు, సెఫ్టీ బొలార్డ్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డుపై వాహనాలు డ్రైవ్ చేసే వారు నిదానంగా వెళ్లాలన్నారు. అతివేగమే ప్రమాదాలకు దారితీస్తుందని చెప్పారు. వేగం నియంత్రణకు రెండు వైపుల బొలార్డ్స్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రమాదకర రోడ్డు మలుపుల వద్ద వాహనదారులు నిదానంగా వెళ్లాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ చందర్‌నాయకర్, ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత



అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

అగ్నిమాపక కేంద్రం అధికారి భిక్షపతి

చేవెళ్ల: అగ్ని ప్రమాదాలు అనుకోకుండా జరుగుతుంటాయని, ఇళ్లలో జరిగిన సమయంలో ప్రజలు భయందోళన చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక కేంద్రం అధికారి భిక్షపతి అన్నారు. మండలంలోని కాలనీల్లో, అపార్ట్‌మెంట్‌ల్లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇళ్లలో ఉండే గ్యాస్ సిలిండర్ల వల్ల జరిగే ప్రమాదాలను ఎలా నివారించుకోవాలనే విషయంపై అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్లకు మంటలు అంటుకుంటే వాటిని ఎలా ఆర్పివేయాలో చేసి చూపించారు. గ్యాస్ సిలిండర్ల గోదాం వద్ద కూడా తగిన జాగ్రత్తలు మహిళలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది లక్ష్మీకాంత్‌రెడ్డి, గోపాల్, సురేందర్, ప్రశాంత్, ఖాజా, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

నేడు ఇఫ్తార్ విందు

తాండూరు టౌన్: ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాండూరు టౌన్‌లోని చెన్గేష్‌పూర్ రోడ్డు మార్గంలోని క్లాసిక్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 6 గంటలకు ఇఫ్తార్ విందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కంటి వెలుగుతో ప్రయోజనం

సర్పంచ్ పల్లె స్వాతి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ పల్లె స్వాతి

కేశంపేట: కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పల్లె స్వాతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ స్వాతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 18 ఏళ్లు పై బడిన వారందరికి కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటుగా ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పల్లె బాలేశ్వర్, ఉప సర్పంచ్ శివకుమార్, వార్డు సభ్యులు రాధిక, మల్లేష్‌గౌడ్, కై సర్, పల్లె అంజయ్య, రాజు, గ్రామ కార్యదర్శి స్వరూప్, ఏఎన్‌యం కృష్ణవేణి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.